జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం 22-10-2025

పేజీలు : 8



## రాజన్నకు శృంగేరి పీఠాధిపతి ప్రత్యేక పూజలు

- ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన స్వామివారు

వేములవాడ, అక్టోబర్ -21, (ప్రజాజ్యోతి):

వేములవాడకు ధర్మ విజయ యాత్రలో భాగంగా విచ్చేసిన శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతి మహాస్వామి సోమవారం శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయంలోకి పూర్ణకుంభంతో అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. రాజ రాజేశ్వర స్వామికి పీఠాధిపతి అభిషేక పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతి రాజ రాజేశ్వరీదేవికి పూజలు చేశారు.

మిగతా 4లో...



## ప్రజా సమస్యల పరిష్కారమే

# ప్రభుత్వ లక్ష్యం

7 లో..

## ధర్మపురిలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి - అడ్లూరి

ధర్మారం,అక్టోబర్21(ప్రజా జ్యోతి న్యూస్):

దీపావళి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈరోజే ధర్మపురి ప్రజల నిజమైన దీపావళి పండుగనీ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న డిగ్రీ కళాశాల మంజూరు కావడం ధర్మపురి యువతకు కొత్త భవిష్యత్తు దిశ చూపుతుంది.ఇకపై ఉన్నత విద్య కోసం ఇతర పట్టణాలకు వలస అవసరం ఉండదని మంత్రి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధర్మపురి ప్రజల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## అమరులైన పోలీసుల త్యాగాలు
## ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

మిగతా 6లో...

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), అక్టోబర్ 21:** శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం:జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే

## పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు,వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ పరామర్శ

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని చందుర్తి మండలం లింగంపెట గ్రామ శివారులో గల అమరవీరుల స్తూపం వద్ద జిల్లా ఎస్పీ మహేష్ బిగితే మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించి,అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీస్ అధికారులతో కలసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం సాయుధ పోలీసులు శోక్ శ్స్త్రైసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు,సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన192 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని ఎస్పీ గారు తెలిపారు.జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని,వారి త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని,పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత,రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని,దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు.విధి నిర్వహణ



సందర్భంగా ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.ఇట్టి కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది.పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈరోజు నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలీ,క్యాండిల్ ర్యాలీ,2%ఎ% రన్,ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు,ఫోటో,వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు వెంకటేశ్వర్లు, వీరప్రసాద్, శ్రీనివాస్,మొగిలి, శ్రీనివాస్,నటేష్,ఆర్.ఐ రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అరుణాచల గిరి ప్రదక్షిణకు సూపర్ లగ్జరీ బస్సు సేవలు

**- వేములవాడ డిపో మేనేజర్**



**వేములవాడ, అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి):** తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా నవంబర్ 5న ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సునుసేవలు అందిస్తున్నట్లు వేములవాడ డిపో మేనేజర్ తెలిపారు.ఈ బస్సు నవంబర్ 3 సోమవారం సాయంత్రం వేములవాడ బస్టాండ్ నుండి బయలుదేరి కరీంనగర్ కు చేరి, అక్కడి నుండి హైదరాబాద్ మీదుగా అరుణాచలం వెళుతుందని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని శ్రీ విఘ్నేశ్వరుని దర్శనం, వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం, అనంతరం నవంబర్ 4 వ తేదీ రాత్రి అరుణాచలం చేరుకుంటుందని అన్నారు. అరుణాచలేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత నవంబర్ 5వ తేదీన సాయంత్రం బయలుదేరి, నవంబర్ 6వ తేదీ ఉదయం శ్రీ అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నిధికి వెళ్తుందని, అక్కడ దర్శనానంతరం కరీంనగర్ కు అదే రోజు సాయంత్రం చేరుకొని, కరీంనగర్ నుండి వేములవాడకు చేరుకుంటుందని స్పష్టం చేశారు.అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీ లాగా టిజీఎస్ ఆర్టీసీ అందిస్తోందని, ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి రూ.4700గా సంస్థ నిర్ణయించిందన్నారు. అన్ని సెస్ చార్జీలు, బోర్డర్ టాక్సు, టోలు టాక్సులు కలుపుకొని నాలుగు దేవస్థానము లు కలుపుకొని టూర్ ప్యాకేజీ గా అందిస్తుందని ప్రకటించారు.ఈ సదుపాయాన్ని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోకాలని కోరారు. వేములవాడ, కరీంనగర్, సిరిసిల్ల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తమ దగ్గరలోని బస్టాండ్ తో పాటు సమీప టీజీఎస్ ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చని, ఈ టూర్ ప్యాకేజీకి సంబందించిన పూర్తి సమాచారం కోసం 9959225926, 7382851826,9440521412 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.


# వరి కొనుగోలు కేంద్రాన్ని బాగు చేయించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**కాల్వ శ్రీరాంపూర్ అక్టోబర్ 21. (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు, ఆదివారం రోజున ప్రోక్లైన్తో బాగు చేయించారు

ఈయనని రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శాలువాలతో

ఘనంగా సత్కరించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెల్తురు రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పవన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# స్థలం కేటాయించిన కలెక్టర్ కి ధన్యవాదాలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి ):**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల పదవ చెందిన రైతులు తమ వరి పంటను ఆరబెట్టుకోనికి సరైన స్థలం లేకపోవడంఇబ్బంది ్డుతున్నారు. ఇన్ని రోజులు బైపాస్ రోడ్డు పైన వడ్లు ఎండబెట్టుకునేవారు కానీ అనేక ఆక్సిడెంట్లు అవ్వడం వల్ల రైతులపై కేసులు అవుతూ ఉండేవి రైతులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని స్థానిక ప్రతినిధులు కలెక్టర్ కలవడం వల్ల కలెక్టర్ ఆరు ఎకరాలు కేటాయించారు ఈ కార్యక్రమంలో బాలకిషన్,ఎల్లయ్య,చల్ల సుమన్, గోస్కుల మహేందర్ దేవయ్య సారుగు పుష్పలత,చల్ల రాజు రేనా తుమ్మల రవి,బండారి భాగ్యవ,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ తల్లి మృతి

## అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ఎంపీపీ తో పాటు పలువురు నా యకులు



**కాల్వశ్రీరాంపూర్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తల్లి రామిడి రాధమ్మ సోమవారం రోజున మృతి చెందింది, మృతురాలి అంత్యక్రియలకు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్యలతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ నవీన సదయ్య సింగిల్ విండో మార్కెట్ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు పోచాల సదానందం గౌడ్ నాగార్జున రావు గూడెం జనార్దన్ రెడ్డి పొన్నమనేని దేవేందర్ రావు దొంకెన మొగిలి పనస మల్లయ్య సుముఖం మల్లారెడ్డి సుజాత రమేష్ మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేడీసీసీ డైరెక్టర్ గజ్జల ఆనందం కుటుంబాన్ని పరామర్శ.

## బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

**వీర్నపల్లి ,అక్టోబర్ 21( ప్రజా జ్యోతి) :**వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి గ్రామానికి చెందిన కే డి సి సి బ్యాంకు డైరెక్టర్ బి ఆర్ ఎస్ సీనియర్ పార్టీ కార్యకర్త గజ్జల ఆనందం మరణించగా మంగళవారం రోజు గజ్జల ఆనందం ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాజన్న సిరిసిల్ల జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య ,ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి క్రమశిక్షణ గల కార్యకర్తను కోల్పోయామని తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చ్చారు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితోపాటు వీర్నపల్లి చెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం ,ఒక మంచి నిబద్ధతగల కార్యకర్తను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అందే సుభాష్ మాట్లాడుతూ దళిత సామాజిక వర్గా నికి చెందిన మంచి నాయకున్ని కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు .మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి ,మాజీ జెడ్పి కోఆప్షన ఎండి చాంద్ పాషా, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు గుగులో సురేష్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బోయిన రవి, గర్జనపల్లి మాజీ సర్పంచ్ కర్ణా రంజిత్ ,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి రాజు ,గ్రామ శాఖ అధ్యక్షులు ,మాజీ సర్పంచులు సీనియర్ కార్యకర్తలు సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎలగందుల చిరంజీవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అడాస్ట్రా పాఠశాలలో సిపిఆర్ శిక్షణ



**చొప్పదండి, అక్టోబర్ 21(ప్రజా జ్యోతి):**
చొప్పదండి ఆడాస్ట్రా పాఠశాలలో మంగళవారం సిపిఆర్ (కార్డియో పాల్మోనరీ రిసిసిటేషన్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ వైద్యుడు, పాఠశాల చైర్మన్ ముద్దం నరేంద్ర గౌడ్ ఉపాధ్యాయినీలకు ప్రాణాలను రక్షించే అత్యవసర ప్రతిస్పందన నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు.

## సైబర్ నేరాలపై పోలీస్ కమిషనర్ పబ్లిక్ అలర్ట్

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 21,ప్రజాజ్యోతి:**సైబర్ నేరాలపై ప్రజలందరూ



అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అలర్ట్ చేశారు,మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ సైబర్ మోసం నేరస్థులు వాట్సాప్ గ్రూపుల ద్వారా నకిలి ఏపీకే ఫైళ్లను ఆర్టీవో చలాన్,టీఎస్ చలాన్ పేరిట సర్క్యులేట్ చేస్తున్నారని కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని పౌరులందరికీ అప్రమత్తంగా ఉండాలన్నారు,ఎవరైనా ఈ ఏపీకే ఫైళ్లను క్లిక్ చేసి ఇన్‌స్టాల్ చేసినప్పుడు, హానికరమైన సాఫ్ట్‌వేర్ వారి మొబైల్ ఫోన్ నేపథ్యంలో స్వయంచాలకంగా నడుస్తుందని. నేరస్థులు ఈ ఫైళ్లలో హానికరమైన కోడ్‌ను పొందుపరిసిగి ఇది బాధితుడికి తెలియకుండా లేదా అనుమతి లేకుండా మోసగాళ్లకు ఓటిపి సందేశాలతో సహా ఆటోమేటిక్ మెసేజ్ ఫార్వార్డ్‌ను అనుమతిస్తుందన్నారు,ఈపద్ధతిద్వారా,సైబర్‌నేరస్థులుబాధితులబ్యాంక్‌ఖాతాలనుండి మోసపూరితంగాడబ్బునుఉపసంహరించుకుంటున్నారని తెలిపారు,ఏపీకే ఫైల్‌లను క్లిక్ చేయవద్దని లేదా ఇన్‌స్టాల్ చేయకూడదని పోలీసు కమిషనర్ తెలిపారు:ఏదైనా సైబర్ సంబంధిత ఫిర్యాదుకోసంమీ మీపంలోని పోలీస్ స్టేషన్ ను లేదా లో కంప్లైంట్ చేయాలన్నారు.

## చెట్టు పై నుండి క్రిందపడి వ్యక్తి మృతి

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 21,ప్రజాజ్యోతి:**
తీగలగుట్టపల్లి లోని సరస్వతి నగర్ కు చెందిన పాకాల కోమల్ రెడ్డి అనే వ్యక్తి సోమవారం దీపావళి పండుగ సందర్భంగా మామిడాకులు తెంపుదామని చెట్టు పైకి ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి,కుటుంబ సభ్యులు వెంటనే అతడినీ చికిత్స కొరకు ఆసుపత్రి కి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడు,మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి తెలిపారు.

## మావోయిస్టు అమరవీరుల స్థూపానికి పోలీస్ అమరవీరుల ఫ్లెక్సీ



**వీర్నపల్లి అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి ):** మావోయిస్టు అమరవీరుల స్థూపం మరోసారి ర్చనీయాంశంగా మారింది వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలదగ్గర మావోయిస్టు అమరవీరుల స్తూపం 20 సంవత్సరాల క్రితం నిర్మించారు అట్టి స్తూపానికి పోలీస్ అమరవీరుల ఫ్లెక్సీని కట్టడం ప్రజల దృష్టిని ఆకట్టుకుంది.

# దీపావళి రోజున కాషాయ జెండా తొలగింపు

**-నాగారం గ్రామంలో ఉద్రిక్తత**

**-పంచాయతీ కార్యదర్శి పై చర్య తీసుకోవాలని గ్రామస్తుల ఆగ్రహం**



**కోనరావుపేటబీ అక్టోబర్.21(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండలం నాగారం గ్రామంలోని పొట్టిగుట్టపై ఉన్న కాషాయపు జెండాను తొలగించినందుకు నిరసనగా బీజేపీ,హిందూ ఐక్య సంఘాలు నాగారంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.నాగారంలోని పొట్టిగుట్టపై హిందూ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో కొన్నేళ్ళ క్రితం కాషాయ జెండాను ఏర్పాటు చేసుకుని అక్కడ యోగా సాధనతో పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేసుకుంటారు.పంచాయతీ కార్యదర్శి ఎండీ అప్సానా ఈ నెల 20 న పంచాయతీ సిబ్బందితో తొలగించింది.గమనించిన స్థానికులు హిందూ ఐక్య సంఘాల సభ్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై అధికారులు విచారణ చేపట్టి పంచాయతీ కార్యదర్శిని వెంటనే విధుల నుండి తొలగించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంతో పాటు,పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అద్యక్షుడుమిర్యాలకర్‌బాలాజీ,జిల్లాకార్యదర్శిగోపాడిసురేందర్‌రావు,జిల్లాకౌన్సిల్‌మెంబర్‌గొట్టేరామచంద్రం,నాయకులుసురేష్.రవి,తిరుపతి,జితేందర్రెడ్డి,పర్షరాములు,మోహన్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసులో ప్రధాన నిందుతుడు అరెస్ట్ రిమాండ్‌కి తరలింపు

**సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్న సిరిసిల్ల పట్టణ పోలీసులు**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి ):**
మహిళా హత్య కేసులో ప్రధాన నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కి పంపించినట్లు సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ తెలిపారు పట్టణ సీఐ కృష్ణ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ బీహార్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు కూలీలు రూడల్ సదా,రామ్రిబిక్స్ సదా అనే ఇద్దరు వ్యక్తులు కూలీ పని నిమిత్తము సిరిసిల్లకు వచ్చి సిరిసిల్లలోని అశోక్ నగర్ లో రామస్వామి అనే వ్యక్తి ఇంట్లో రూమ్ కిరాయికి తీసుకొని కూలీ పని చేసుకుంటూ జీవిస్తూన్నారు.అందులో భాగంగా పని వద్ద కోడిముంజకు చెందిన అలకుంట రమ అనే మహిళతో పరిచయం పెంచుకొని ఆమెని అనుభవించాలనే ఉద్దేశ్యంతో తేదీ:19-03-2024 నాడు సాయంత్రం 6 గంటలకు కూలి పని అయిన తర్వాత రూమ్ కి తీసుకు పోయి ముగ్గురు కలిసి వారు తెచ్చుకున్న మద్యం సేవించిన అనంతరం నిందుతులు ఇద్దరు కలిసి రమను ఒకరి తరువాత ఒకరు అనుభవించాలనుకొగా ఆమెకు మత్తు వదలగా, ఎవరికైనా విషయం చెప్పుతాదనే అనుమానముతో రమను హత్య చేయగా ఈహత్య పై సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా %నూ%2 రామ్రిబిక్స్ సదా ని గత సంవత్సరం అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని,అప్పటి నుండి తప్పించుకోని ఫోన్ నంబర్స్ మార్చుతూ వివిధ రాష్ట్రాల్లో మకాం మారుస్తూ వస్తున్న ఏ వన్ రుడల్ సదా అనే నిందుతుణ్ణి సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో అల్వాల్ లో ఉంటున్నడాని తెలుసుకొని ఈరోజు ఏ వన్ రుడల్ సదా అనే నిందుతుణ్ణి అదుపులోకి తీసుకొని రిమాండ్ చేయడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా దీపావళి వేడుకలు

**నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్...**




**చిగురుమామిడి అక్టోబర్ 21(ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలవ్యాప్తంగా దీపావళి వేడుకలను,సోమవారం, మంగళవారం రెండు రోజులపాటు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఇళ్ల ఎదుట ముగ్గులు వేసి దీపాలు వెలిగించి,ఇండ్లకు రంగురంగుల విద్యుత్ బల్బులతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.టపాసులు పేల్చుతూ ప్రజలు,చిన్నారులు సందడి చేసి స్వీట్ల ను పంపిణీ చేశారు.గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు.రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రజలను కలిసి వారితో ముచ్చటించి వారికిదీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాపాలన ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ దీపావళి పండుగ అందరి జీవితాల్లో ఆనందం,శాంతిని ప్రకాశింపచేయాలని,లక్ష్మీదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈనెల 22న బుధవారం దీపావళి పండుగను పురస్కరించుకొని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పోలీస్ అమరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం మంథని సీఐ రాజు



మంథని, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):
విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మనందరికీ స్ఫూర్తిగాయకమని మంథని సీఐ రాజు అన్నారు పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం మంథని పోలీస్ స్టేషన్ సమీపంలో పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద సీఐ రాజు ఆధ్వర్యంలో పోలీసులు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులు మనమధ్య ఉన్న లేకున్నా వారు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచే ఉంటారనీ వారి త్యాగాలు వెలకట్టలేనిన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు దేగ రమేష్, సాగర్ ఏఎస్ఐ లు మల్లేశం, సుదర్శన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 24న యాదవులకు రాజకీయ శిక్షణ శిబిరం

**అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్**




మంథని, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):
స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు కీలక పాత్ర పోషిస్తూ ఎన్నికల్లో పోటీ చేసే విధంగా ఈనెల 24 న నిర్వహించారు తలపెట్టిన యాదవ్ యాదవుల రాజకీయ శిక్షణ తరగతులకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని యాదవ సోదరులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్ కోరారు. పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్ మాట్లాడుతూ రాజకీయ చైతన్యం కోసం యాదవులకు రాజకీయ శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తున్నామని రాజకీయ అవగాహన కల్గిన ప్రతి యాదవుడు వినియోగించు కోవాలన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా నిర్వహించే ఈ శిక్షణ శిబిరంలో ఎన్నికల్లో పోటీ చేస్తే అభ్యర్థులు రాజకీయ మెలుకువలు తెలుసుకోవచ్చన్నారు. మానకొండూర్ మండలం ఖాదర్ గూడ ఫామ్ అరవింద రిసార్ట్ లో 24న ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల ఈ శిక్షణ శిబిరం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, మంథని మండల అధ్యక్షుడు పర్శవేణి మోహన్ యాదవ్, యాదవ సంఘం నాయకులు ఉడుత పర్వతాలు యాదవ్, చిలారపు పర్వతాలు యాదవ్, గోకుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్, సంఘం నాయకులు ఉప్పరి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కానుగంటి ఓదెల యాదవ్, కనవేనా శ్రీనివాస్ యాదవ్, పెగడ శ్రీనివాస్ జాగిరి సదానందం యాదవ్, కనేవేనా కొమురయ్య యాదవ్, రమేష్ యాదవ్, మోత్కు రాజబాబు యాదవ్, జక్కుల కుమార్ యాదవ్, మాదరవేనా ఓదెలు యాదవ్ లు పాల్గొన్నారు.

# రాజన్నకు శృంగేరి పీఠాధిపతి ప్రత్యేక పూజలు

**-ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన స్వామివారు**



వేములవాడ, అక్టోబర్ -21, (ప్రజాజ్యోతి):
వేములవాడకు ధర్మ విజయ యాత్రలో భాగంగా విచ్చేసిన శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతి మహాస్వామి సోమవారం శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయంలోకి పూర్ణకుంభంతో అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. రాజ రాజేశ్వర స్వామికి పీఠాధిపతి అభిషేక పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతి రాజ రాజేశ్వరీదేవికి పూజలు చేశారు. ఆలయ ఆవరణలోని శ్రీ వీరభద్రేశ్వర, శ్రీ విఠలేశ్వర, శ్రీ నరసింహస్వామి, శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత ఆంజనేయ స్వామివారికి జగద్గురు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతి మహాస్వామి పూజలు చేశారు. అద్దాల మండపంలో పాదుక పూజ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు, భక్తులకు ఆశీర్వచనం గావించి, రాజన్నకు ప్రీతి పాత్రమైన కోడె మొక్కును చెల్లించారు. అనంతరం ఆలయ విస్తరణ పనులను పరిశీలించారు. అక్కడి నుంచి భీమేశ్వరాలయం సమీపంలోని శంకర మఠం ఆవరణలో హోమం నిర్వహించి, కలశ స్థాపన పూజలు స్వామివారు గావించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఓపెన్ స్లాబ్ లో భక్తులకు ఆశీర్వచనం గావించారు. ఈ కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, ఎస్పీ మహేష్ బి గితే, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆర్డీవో రాధాబాయి, ఆలయ ఈఓ రమాదేవి, తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

**-జిల్లా ఎస్పీ మహేష్ బి గితే -పోలీస్ అమరుల కుటుంబ సభ్యులకు పరామర్శ**



వేములవాడ, అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి):
చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో గల అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. దీనికి ఎస్పీ మహేష్ బి గితే హాజరై, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలిసి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శ్రస్త్" చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు,సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి, గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన192 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని తెలిపారు. జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని, వారి త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత,రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని,దేశ సరిహద్దుల్లోని అక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. విధి నిర్వహణ సందర్భంగా ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తదనంతరం అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈరోజు నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ,క్యాండిల్ ర్యాలీ, 2కె రన్, ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు,ఫోటో,వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు వెంకటేశ్వర్లు, వీరప్రసాద్, శ్రీనివాస్,మొగిలి, శ్రీనివాస్,నటేష్,ఆర్ఐ రమేష్, యాదగిరి, ఎస్ఐలు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయం



ముస్తాబాద్: అక్టోబర్ 21( ప్రజా జ్యోతి ):
విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని, వారి త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఏఎస్ఐ ఎన్ అశోక్ కుమార్ అన్నారు మంగళవారం ముస్తాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలోని అమరవీరుల చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీస్ సిబ్బంది త్యాగాలు మరువలేనివని, వారి సేవలను స్మరించుకోవడం సమాజ బాధ్యత అని అన్నారు. యువత వారి ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎస్సై ఏఎస్ఐ పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీవాసుల ఆత్మీయ సన్మానం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) అక్టోబర్ 21:** పెద్దపల్లిలోని టీచర్‌కాలనీలో నివాసముండే డొంకెన రవి పెద్దపల్లి జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితుల్కైన సందర్భంగా, అదేవిధంగా పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ కల్చరల్ సెక్రటరీగా నియమితుల్కైన ఎడ్ల మహేందర్, ఈసి మెంబర్‌గా నియమితుల్కైన బండ లింగారావును కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులున్నారు.

## మృతుడి భౌతిక కాయానికి ప్రభుత్వ విప్ 'ఆది' నివాళి



**వేములవాడ, అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి):** చందుర్తి మండలం మాల్యాల గ్రామానికి చెందిన లింగాల భూమయ్య మరణించిగా, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి బౌతికాయానికి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితమే సమాజానికి భద్రత

**- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 21,ప్రజాజ్యోతి:** పోలీస్ అమరవీరుల త్యాగాల వల్లనే సమాజం స్వేచ్ఛగా జీవిస్తూ,భద్రంగా ఉంటుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్, కాంగ్రెస్ నాయకులు వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని అమరవీరుల



స్తూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్,కాంగ్రెస్ నాయకులు వి.నరేందర్ రెడ్డి హాజరై అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని ఆనాటి వారి ప్రాణత్యాగాల వలననే నేడు మనందరం సుఖసంతోషాలతో ఉండగలుగుతున్నామన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి పోరాడటం జరుగుతుందని అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయన్నారు.

## సుల్తానాబాదు నివాసి మేర్గు సుగుణమ్మ గుండెపోటుతో మృతి

**- నేత్రదానంకు అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులు**

**-.అభినందనలు తెలిపిన పట్టణ ప్రముఖులు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు**



**సుల్తానాబాద్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీనగర్ నివాసి మేర్గు.సుగుణమ్మ గుండపోటుతో సోమవారం రాత్రి మృతి చెందగా బాధలో ఉండి కూడా, నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుమారుడు మెరుగు శ్రీనివాస్, మెరుగు యాదగిరి కుటుంబ సభ్యులకు, అవగాహన కల్పించారు. పుట్టెడు దుఃఖంలో కూడా స్పందించి నేత్రాలను దానం చేయడానికి అంగీకరించగా,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో మృతురాలి నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో సేకరించి హైదరాబాదుకు తరలించడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు కోడలు మేర్గు మాధవి శ్రీనివాస్, జ్యోతి యాదగిరి , కూతుర్లు అల్లుండ్లకు,జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్, గాంధీనగర్ మాజీ కౌన్సిలర్ అనుమాల అరుణ బాబూరావు, బిజెపి జిల్లా నాయకులు సామాజిక వేత్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మాజీ వార్డు సభ్యులు ఆమీర్ శెట్టి తిరుపతి, గాంధీనగర్ యువత పాల్గొని నేత్ర దాతకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.విషాదంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి అభినందనలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

**- జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష-ఈనెల 25 తో ముగియనున్న సర్వే**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 21 :** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందునఅనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**అమరవీరులకు జిల్లా కలెక్టర్,పోలీసు కమీషనర్ ఘన నివాళులు**



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 21,ప్రజాజ్యోతి:** మంగళవారం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద 'ఫ్లాగ్ డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం హాజరయ్యి అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పోలీసుల త్యాగం మరువలేనిదని కొనియాడారు.దేశమంతా ప్రజలు పండుగలు కుటుంబ సభ్యలతో జరుపుకుంటున్న సమయంలో కూడా పోలీసులు విధుల్లో నిమగ్నమై ప్రజలను రక్షిస్తారని తెలిపారు. అటువంటి చిన్న చిన్న త్యాగాల నుండి మొదలుకొని అవసరమైతే విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేస్తారని పేర్కొన్నారు.పోలీసు కమీషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా ఉండేదని ఎంతో మంది ప్రాణ త్యాగం ఫలితంగానే ఈ రోజు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విధి నిర్వహణలో 47 మంది పోలీసు అధికారులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు.ఈ సందర్భంగా దేశ రక్షణకోసం,సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులను స్మరించుకుని నివాళులు అర్పించామని తెలిపారు.అమరవీరుల కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారిని స్మరించుకుంటూ ఈ నెల 31 వరకు 10 రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం అమరవీరుల విగ్రహానికి కరీంనగర్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. ఈ కార్యక్రమంలో డీసీపీలు వెంకటరమణ,భీం రావు లతో పాటు కమీషనరేటులోని పోలీసు అధికారులు,అమరవీరుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), అక్టోబర్ 21:**
శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గోన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్, ఎన్టీపీసీ , ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ర చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో అమరవీరుల కుటుంబ సభ్యులకు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబందించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఎవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఆర్ఐలు ఆర్ఎస్ఐలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమాధుల వద్ద దీపావళి సంబరాలు





**చొప్పదండి, అక్టోబర్ 21(ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలంలో దీపావళి సందర్భంగా హిందూ దళిత సమాధుల వద్ద వారిని స్మరిస్తూ సంబరాలు జరుపుకున్నారు. తరతరాలుగా వస్తున్న ఆచారం ప్రకారం చనిపోయిన పూర్వీకులను స్మరించుకొని వారికి ఇష్టమైన ఆహార పదార్థాలను దీపావళి పండుగ రోజు సమాధుల వద్ద పెడతారు. సమాధులకు కలర్లు వేసి పూలతో అలంకరించి పూజలు చేస్తారు. అనంతరం బాణసంచాలు కాలుస్తారు. సమాధుల వద్ద ఆరోజు వేలాదిమందితో జన జాతర జరుగుతుంది. హిందూ దళితులు ఇదొక ఆచారంగా భావించి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పట్టణ మాల మహానాడు అధ్యక్షుడు సంబోజి సునీల్ చెప్పారు.

# ప్రభుత్వ విప్ చేతులమీదుగా నూతన దుకాణాల ప్రారంభం



**వేములవాడ, అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి):**
వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన శ్రీ లక్ష్మి గణపతి శానిటరీస్ ఎలక్ట్రానిక్, సుమన్ ల్యాబరెటరిస్ వ్యాపార దుకాణాలనుసోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దుకాణ యజమానులకు ప్రభుత్వ శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అభినందనీయమని, వ్యాపారంలో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నేడు జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ క్రికెట్ పోటీలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 21:**
నేటి నుండి పెద్దపల్లి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో జె ఎన్ టి యు కళాశాల క్రీడా మైదానంలో 22 తేదీన 17 సంవత్సరాల బాలబాలికలకు,23 వ తేదీన 14 సంవత్సరాల బాలురకు క్రికెట్ సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని,అర్హులైన క్రీడాకారులు ఉదయం 9 గంటలకు ఎంట్రీ ఫారంతో రిపోర్ట్ చేయాలని, ఇతర వివరాల కోసం పిడి కే శ్రీనివాస్ 9440394743 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం**

**మానకొండూర్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌడ్ సలాం అన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సమీపంలో మంగళవారం కరీంనగర్ సిపి గౌస్ అలం, కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్, తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్, మానకొండూర్ సీఐ బొలిమల్ల సంజీవ్ లు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని దివంగత ఎస్సై యుండింటి సంజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని, ప్రజల రక్షణ కోసం ఎల్లవేళలా పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. వరంగల్ జిల్లా వరంగల్ జిల్లా మట్టేవాడ స్టేషన్ లో ఎస్సైగా బాధ్యతలు చేపట్టి విధి నిర్వాహణలో భాగంగా ఎటూర్ నాగారం అడవుల్లో ఎదురు కాల్పుల్లో దొంగ దెబ్బ తూటాకు మానకొండూర్ గ్రామానికి చెందిన సంజీవ్ వీర మరణం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, యుండింటి శంకరయ్య, వేల్పుల రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# శ్రీ మహాశక్తి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**కన్నుల పండగగా సాగిన లక్ష్మీ కుబేర హెూమం**

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):**
దీపావళి పర్వదినం సందర్భంగా కరీంనగర్లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయానికి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారి ఆశీస్సులతో దీపావళి పండగ పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధన త్రయోదశి సందర్భంగా అమ్మవార్లకు నాణాలతో పూజ, పుష్పాభిషేకం, అమ్మవార్లకు మహాభిషేకం, మంగళద్రవ్యాభిషేకం నిర్వహించారు. నరక చతుర్దశి , దీపావళి సందర్భంగా అమ్మవార్లకు మహాహారతి, లక్ష్మి కుబేర హెూమం, పూర్ణాహుతి చేపట్టారు. ఆయా వేడుకలను తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఆలయంలో సందడి వాతావరణం ఏర్పడింది. ముఖ్యంగా శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవార్లకు అలంకరించిన కరెన్సీ నోట్లు, గాజులు, కుంకుమ, అమ్మవారి ఫోటో దీపావళి – లక్ష్మి కుబేర హెూమం సందర్భంగా పూర్తిస్థాయిలో ఆలయ నిర్వాహకులు పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులందరికీ అందజేశారు. దీపావళి రోజున శ్రీ మహాలక్ష్మి దేవిని పూజించడం వల్ల సంపద, శ్రేయస్సు, ఐశ్వర్యం తమకు లభిస్తుందనే అత్యంత విశ్వాసం భక్తులకు ఉండడంతో అమ్మవారికి అలంకరించిన కరెన్సీ నోట్లు మహా ప్రసాదంగా భావించి, సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే దీపావళి పర్వదినం మహెూత్సవ వేడుకల కోసం దేవాలయంలో చేపట్టిన పూల, విద్యుత్ దీపాల అలంకరణ భక్తులను ఆకట్టుకున్నాయి.



# బ్లాక్ లెవెల్ క్రీడలు యువకులు సద్వినియోగంచేసుకోవాలి

**ధర్మారం,అక్టోబర్21(ప్రజా జ్యోతి న్యూస్):**
బ్లాక్ లెవెల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు డిస్టిక్ యూత్ ఆఫీసర్ ఎం.వెంకట రాంబాబు టోర్నీ నిర్వాహకులు మహేష్ తెలిపారు.ఈనెల 24,25 తేదీలలో టీఎస్ఆర్ జెసి బాలురు నంది మేడారంలో ధర్మారం,ఎలిగేడు మండలాల జట్లు బ్లాక్ లెవెల్ క్రీడలు మీట్ యువతరంగ్ యూత్ అసోసియేషన్1255/2009 ఆధ్వర్యంలో బాలురకు వాలీబాల్,కబడ్డీ,400 మీటర్స్ రన్నింగ్,షార్ట్ పుట్,షటిల్ బ్యాడ్మింటన్,చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లుతెలిపారు.రెండుమండలాలకుచెందిన15నుంచి29సంవత్సరాల మధ్య గల యువకులు అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ పోటీలో పాల్గొనే యువకులు23వ తేదీన సాయంత్రం ఐదు గంటల లోపు రిజిస్టర్ చేసుకోవాలని కోరారు.రిజిస్టర్ చేసుకునే క్రీడాకారులు7993604489 , 9866007827 నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు మహేష్ తెలిపారు.

# అట్టహాసంగా ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగ పోటీలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి),అక్టోబర్ 21 :**
69వ ఎస్ జి ఎఫ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి 14, సంవత్సరాల బాలబాలికల చదరంగ పోటీలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ ప్రారంభించారు.ఈ పోటీలకు ఉమ్మడి నాలుగు కరీంనగర్, పెద్దపల్లి,సిరిసిల్ల,జగిత్యాల జిల్లాలోని 40 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ చదరంగం గొప్ప ఆలోచనా శక్తిని ఇస్తుందన్నారు.విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల, జ్ఞాపకశక్తి పెరుగుతుందని చెప్పారు. మేధో సంపత్తికి చెందిన క్రీడ కావడంతో విద్యార్థినీ విద్యార్థులు ఈ క్రీడపై ఎక్కువ దృష్టి సారించాలని, క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, ఓడిపోతే కసి పెంచుకొని మళ్లీ గెలవడానికి ప్రయత్నించాలే గానీ, కుంగిపోవద్దని సూచించారు.ఇందులో గెలుపొందిన క్రీడాకారులు వచ్చేనెల పెద్దపల్లి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గడ్డాలా శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా పేట అధ్యక్షులు వేల్పుల సురేందర్,అర్బీటర్ కర్ణాకర్ రెడ్డి ఓదెల, ఎలిగేడ్ మండలాల చెస్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, సతీష్ బాబు, భరోసా నాగరాజు,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,వెంకటేష్, ఖాజాబీ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శృంగేరి పీఠాధిపతి ధర్మ విజయయాత్ర విజయవంతం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి): వేములవాడలో అక్టోబర్ 19, 20 తేదీలలో శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ తీర్థ మహాస్వామి వారి ధర్మవిజయయాత్ర మహోత్సాహంగా అఖండ భక్తిశ్రద్ధల మధ్య వైభవోపేతంగా నిర్వహించబడిందనిప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా జరిగిన శోభాయాత్ర, చంద్రమౌళీశ్వర పూజా కార్యక్రమం, స్వామి వారి అనుగ్రహ భాషణం భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తాయని, మహాస్వామి వారి దివ్యసాన్నిధ్యంతో క్షేత్రం మరింత పవిత్రతను సంతరించుకుందని, ఈ ఆధ్యాత్మిక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన భక్తజన సమూహానికి, ప్రభుత్వాధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు, ఆధ్యాత్మిక వేత్తలకు, విద్యావేత్తలకు, అన్ని వర్గాల ప్రజలకు, దేవస్థాన సిబ్బందికి మరియు బ్రాహ్మణోత్తములకు కృతజ్ఞతలు తెలియజేశారు. స్వామి వారు దేవస్థానంలో కొనసాగుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి, అనేక మూల్యవంతమైన సూచనలు, సలహాలు అందజేసి, అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా కొనసాగించాలనే ఆదేశాలు ఇచ్చారని అన్నారు. స్వామి వారి ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఆర్ అండ్ బి అధికారులు, ఆలయ అధికారులు, సంబంధిత ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఎంబిబిఎస్ సీటు సాధించిన సైదా ఖాతేజా ఫాతిమా కు సత్కారం

**అభినందించిన షాహిన్ కాలేజ్ లెక్చరర్ల బృందం**

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 21( ప్రజాజ్యోతి):** సీయాసత్ ఉర్దూ పత్రిక, ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ విద్యార్థిని, విద్యార్థులు నీట్ పరీక్షలో ప్రతిభ చాటి ఎంబీబీఎస్ "ఏ" కేటగిరిలో సీట్ పొందిన విద్యార్థులకు మెడికో అవార్డులతో సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణానికి చెందిన సయ్యద్ రిజ్వాన్, ఆయిషా ఫాతిమా దంపతుల కుమార్తె సైదా ఖాతేజా ఫాతిమా నీట్ పరీక్షలో 415 మార్కులు సాధించి, సురభి మెడికల్ కాలేజీలో "ఏ" కేటగిరిలో సీట్ సాధించినందుకు ఆదివారం సీయాసత్ కార్యాలయంలో న్యూస్ ఎడిటర్ అమేర్ అలీ ఖాన్ చేతుల మీదుగా అవార్డుతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షహీన్ విద్యాసంస్థ ప్రిన్సిపాల్,లెక్చర్లుల బృందం, తోపాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినందించారు.




# తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ ఎం హరిత పిలుపు-ఈ నెల 25వ తేదీతో ముగియనున్న సర్వే**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి) :** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగియనున్నది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్న డబ్ల్యు డబ్ల్యు డాట్ తెలంగాణ గోవ్ డాట్ ఇన్ అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఎం హరిత ఒక ప్రకటనలో తెలియ చేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**ధర్మపురిలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి - అడ్లూరి**

**ధర్మారం,అక్టోబర్21(ప్రజా జ్యోతి న్యూస్):**
దీపావళి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈరోజే ధర్మపురి ప్రజల నిజమైన దీపావళి పండుగనీ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న డిగ్రీ కళాశాల మంజూరు కావడం ధర్మపురి యువతకు కొత్త భవిష్యత్తు దిశ చూపుతుంది.ఇకపై ఉన్నత విద్య కోసం ఇతర పట్టణాలకు వలస అవసరం ఉండదని మంత్రి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధర్మపురి ప్రజల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు.ప్రజల కష్టాలు తెలిసిన వాడిని కాబట్టి విద్య, ఉపాధి రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాం,ధర్మారం మండలంలో ఐటీఐ కళాశాల నిర్మాణానికి భూమిపూజ ఇప్పటికే నిర్వహించాం.నేరేళ్ల గ్రామం వద్ద సుమారు రూ.200 కోట్ల వ్యయంతోఇంటిగ్రేటెడ్స్కూల్నిర్మాణంచేపట్టబోతున్నామన్నారు.ఎందరో మేధావులు,కవులు, వేదపండితులను తీర్చిదిద్దిన శ్రీ లక్ష్మీ నరసింహసంస్కృతాంధ్రకళాశాలనుపునఃప్రారంభించాం,అదనంగా ధర్మపురి ప్రాంత యువతను పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి యూత్ ట్రైనింగ్ సెంటర్,డిజిటల్ లైబ్రరీ,ఇ-క్లాస్ రూమ్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు భూసేకరణ బాధితులకు సుమారు రూ.17 కోట్ల పరిహారం ఇప్పటివరకు అందజేశామని మంత్రి తెలిపారు.గత పదేళ్లలో అధికారంలో ఉన్నవారు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టలేదు. కానీ మా ప్రభుత్వం మాత్రం ప్రజల ఆశలు నెరవేర్చే పరిపాలనకు కట్టుబడి ఉంది. సంక్షేమమే మా ధ్యేయమని అన్నారు.సంక్షేమం, సమగ్రాభివృద్ధి,సమానత్వం ఇవే కాంగ్రెస్ ప్రభుత్వ మూడుప్రధాన స్తంభాలు. ప్రజలకు వాస్తవ మార్పు కనిపించేటట్లు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# పేషంట్లకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోపండ్లు, బ్రెడ్డు పంపిణీ

**వేములవాడ, అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి):** వేములవాడప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉన్న 60 మంది పేషంట్లకుమై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకుడు మధు మాట్లాడుతూ వరంగల్ వాస్తవ్యులు పోమార్ శ్రీనివాస్ లక్ష్మి దంపతులు అమావాస్య సందర్భంగా అందించిన సహకారంతో పేషెంట్లకుపండ్లు, బ్రెడ్డు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ట్రస్టు ద్వారాసాయం చేయాలనుకునే దాతలు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వొడ్యాల వేణు, పొలాస రాజేందర్, నక్క వేణు, చింతపంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**మానకొండూర్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం మానకొండూరు మండలంలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్, మెడిసిన్ స్టోర్స్, వ్యాక్సిన్లు నిల్వ చేసే గది, లేబర్ రూమ్, వార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలోని పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవల గురించి పీహెచ్ సీ వైద్యాధికారి సాయి ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల వివరాలు అడిగారు. నూరు శాతం మందికి వైద్య పరీక్షలు పూర్తిచేయాలని అన్నారు. స్క్రీనింగ్ పూర్తయి ఆరు నెలలు గడిచిన మహిళలకు మరో దఫా వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రతినెలా ఉచిత మందులు అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు ఉంటాయని విషయాన్ని వారికి తెలియజేయాలని అన్నారు. ఆవరణలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వారి వెంట డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, వైద్యులు సాయి ప్రసాద్, వెంకటేష్,తహసీల్దార్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ పి పెట్రోలు బంకులో నిబంధనలు బేఖాతరు

**వ్యవసాయ బోర్ ను కమర్షియల్ కు వాడుకొంటున్న వైనం**

**ఏడాదిగా కొనసాగుతున్న విద్యుత్ చౌర్యం**

**పంచాయతీ అనుమతి లేకుండానే పెట్రోల్ బంకు నిర్మాణం**



**మల్హర్, అక్టోబర్ 21 :** మండల కేంద్రమైన తాడిచెర్ల లోని హెచ్ పి పెట్రోలు బంకు నిబంధనలు బేఖాతరు చేస్తు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గత మూడు రోజుల క్రితం పెట్రోలు గన్ ట్యాపరింగ్ చేయడం వినియోగదారుడు గమనించి నిలదీసిన విషయం పై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో ఈ బంకులో వినియోగదారులకు అందించాల్సిన సేవలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపించాయి. ఇటు వినియోగదారులకే కుచ్చు టోపీ పెడుతున్న నిర్వాకమే కాకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. ఈ బంకు అవసరానికి ఉచిత వ్యవసాయ కనెక్షన్ బోర్ నుంచి నీటిని ఓ ప్రత్యేక కుండి లో లిఫ్ట్ చేసి దాని ద్వారా గుట్టు చప్పుడు కాకుండా సింగిల్ ఫేస్ మోటార్ ద్వారా బంకు అవసరానికి వాడుకుంటున్నారు. పైకి కమర్షియల్ కు అనుగుణంగా సోలార్ నెట్ మీటర్ క్యాటగిరి 2 కింద విద్యుత్తు కనెక్షన్ తీసుకుని వ్యవసాయ బోరు ద్వారా వాటర్ కుండి నుండి లిఫ్ట్ చేసి కమర్షియల్ అవసరాలకు వాడుకోవడం కొసమెరుపు. మీటరు ఉన్నప్పటికీ అది తిరగకుండానే నిటి కోసం వ్యవసాయ బోర్ నుంచి విద్యుత్తు వినియోగించుతూ ఏడాదిగా విద్యుత్ శాఖ అధికారులకే మస్కా కొడుతున్నారు. ఈ విషయం పై విద్యుత్ శాఖ అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో చూడాలి. ఇదిలా ఉండగా బంకు ఏర్పాటు కు ముందు టౌన్ ప్లానింగ్ అనుమతి తప్పనిసరి. అటు టౌన్ ప్లానింగ్ ఉందో లేదో తెలియదు కానీ పంచాయతీ నుంచి మాత్రం అధికారికంగా భవన నిర్మాణంకు అనుమతి లేకుండానే నిర్మాణం చేసి ప్రారంభించినట్లుగా తెలుస్తుంది. ఇప్పుటికైన ఇటు పంచాయతీ, విద్యుత్ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# డి.ఎస్.పి ఉద్యోగానికి ఎంపికైన నవీన్ కు ఘన సన్మానం

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 21:** గణపురం మండలంలోనికొండాపురం గ్రామానికి చెందిన దానం సమ్మయ్య,రమ దంపతుల కుమారుడు దానం నవీన్ ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-1 పరిక్షా ఫలితాల్లో 28వ ర్యాంక్ సాధించి డీఎస్పీ ఉద్యోగం పొందిన సందర్భంగా గ్రామస్తులు మంగళవారం నవీన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నవీన్ తో పాటు ఆయన తల్లిదండ్రులను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి పూల బొకే అందజేశారు. నూతనంగా డీఎస్పీ ఉద్యోగం పొందిన నవీన్ కు శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో చాడ కిష్టస్వామి ముదిరాజ్,గడ్డంరమేష్,మామిడిసుధాకర్,మద్దెల అశోక్,చిట్టిమల్ల



రవి,మామిడిబాలక్రిష్ణ,మామిడిసర్వేషం తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభి రామాలయ అభివృద్ధికి నగదు అందించిన

**-గణపురం సొసైటీ ఉపఅధ్యక్షులు సిరిగినేని బాబురావు**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 21:** గణపురం మండల కేంద్రం లోనిపట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో రాబోయే కార్తీక మాసంలో జరగనున్న గణపతి శివలింగ నవగ్రహ అష్ట బలిపీఠ ప్రతిష్టాపన కొరకు తమ వంతుగా స్థానిక గణపురం మండల కేంద్రానికి చెందిన సిరిగినేని సుమలత బాపురావు గణపురం మండల సొసైటి ఉపాధ్యక్షులు 10005 రూపాయలు ఆలయ కమిటికి నగదుగా అందజేశారు.

# సిరిసేడు లో బాడీ ఫ్రీజర్ బాక్స్ వితరణ

**-షఫీ ఖాన్ ని అభినందించిన గ్రామ ప్రజలు**




**ఇల్లందకుంట,అక్టోబర్21( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం సిరిసేడు ప్రజల అవసరార్థం బాడీ ఫ్రీజర్ బాక్స్ ని షఫీ ఖాన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి మంగళవారం గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ కి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా షఫీ ఖాన్ మాట్లాడుతూ... తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామ ప్రజలకు సౌకర్యం కోసం సుమారు 61వేల రూపాయల విలువ చేసే ఫ్రీజర్ బాక్స్ ని అందజేసినట్లు తెలిపారు. ప్రజల కోరిక మేరకు భవిష్యత్ లో వైకుంఠ రథం కూడా అందించనున్నట్లు తెలిపారు. పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ... షఫీ ఖాన్ ముందుకు వచ్చి పేద ప్రజల అవసరాలను తీర్చడానికి ముందుకు వచ్చినందుకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మరణించిన తమ కుటుంబ సభ్యుల కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవలని తెలిపారు.. షఫీ ని స్పూర్తిగా తీసుకొని గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామ యువకులు షఫీ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్ర రమేష్, రేనుకుంట్ల కుమార్, మాజీ ఎంపిటిసి రేనుకుంట్ల చిన్న రాయుడు, మంగళంపల్లి సంపత్ కుమార్, రేనుకుంట్ల తారక్, కాంగ్రెస్ గ్రామ ఉప అధ్యక్షుడు పుట్ట రాజు, రఫీ, ఇల్లందకుంట ఆలయ కమిటీ ధర్మకర్త కరిమిండ్ల చిరంజీవి,బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, సారంగం, రామకృష్ణ, వైకుంఠం, అయిలయ్య, రమేష్, కుమార్, చింటూ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైన్ షాప్‌లో దొంగతనం

**ధర్మసాగర్, అక్టోబర్ 21(ప్రజాజ్యోతి):** ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ బాలాజీ వైన్ షాప్‌లో గుర్తు తెలియని దొంగలు ఆదివారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. రాత్రి వేళలో షాప్ వెంటిలేటర్ పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు క్యాష్ కౌంటర్‌లోని 20వేల నగదు, మద్యం బాటిల్స్ దోచుకెళ్లారు. ఉదయం షాప్ తెరిచినప్పుడు విషయం వెలుగులోకి వచ్చింది. వైన్ షాపు యజమాని పోలేపల్లి శ్యాంసుందర్ రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఈనెల 24 మహాధర్నా విజయవంతం చేయండి

**ధర్మసామాజ్ పార్టీ కార్యదర్శి కండే రవి**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 21:** ధర్మసమాజ్ పార్టీ బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో 24 న ఇందిరా పార్క్ దగ్గర హైదరాబాదులో జరగబోయే మహా ధర్నాకు సారాధ్యం వహిస్తున్న ఉమ్మడి ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవిలు,బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ నేతృత్వంలో చేయబోయే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పిలుపునివ్వడం జరిగింది. దేశ జనాభాలో 133 కులాలు 60 శాతం ఉన్న బీసీలు కేవలం 29 శాతం రిజర్వేషన్ ని మాత్రమే అనుభవిస్తున్నారు తద్వారా వీరు ఆర్థికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాలలో అగ్రకుల పార్టీల చేతిలో 70 సంవత్సరాలు దగా పడ్డది చాలు వీరికి న్యాయబద్ధంగా రావాల్సిన 42% రిజర్వేషన్ ని రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్లో చేర్చితేనే బీసీలకు సంపూర్ణ విముక్తి జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గణపురం మండల కేంద్రంలోని బీసీలు, బహుజన సంఘాల వారందరూ మహాధర్నా కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సైదులు పాష, ఇంజపెల్లి రవి పాల్గొన్నారు.